02.05_Thur-Tharanam 1-8.qxd 5/1/2024 8:46 PM Page 1




www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**గురువారం** మే02 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - బహళ పక్షంతిథి:నవమి రా10.47 వరకువార:గురువారం (బృహస్పతివాసరే ) నక్షత్రం:ధనిష్ఠ రా11.07 వరకుయోగం:శుక్లం మ2.58 వరకుకరణం:తైతుల ఉ11.52 వరకు తదుపరి గరజి రా10.47 వరకువర్జ్యం:ఉ.శే.వ5.46 వరకు దుర్ముహూర్తము:ఉ9.50 - 10.40మరల మ2.53 - 3.43అమృతకాలం:మ1.18 - 2.48రాహుకాలం:మ1.30 - 3.00యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 206 వైఎస్ఆర్/కడప గురువారం 02 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 206 YSR/KADAPA Thursday, 02 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు.. బరిలో 525 మంది:

## సీఈవో వికాస్‌రాజ్

హైదరాబాద్: మే 01 (తరణం బ్యూరో) తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) వికాస్‌రాజ్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు.సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ చేస్తున్నారని తెలిపారు. 285 మంది స్వతంత్రుల అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు. అభ్యర్థుల సంఖ్య దృష్ట్యా ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి హెూం ఓటింగ్ ప్రారంభం కానుందన్నారు. హైదరాబాద్ నగరంలో 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వికాస్‌రాజ్ చెప్పారు.అన్నిచోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను జిల్లాల్లో ప్రింట్ చేస్తున్నారని చెప్పారు. ఎన్నిక విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నెంబర్ 1950 ఏర్పాటు చేశారని.. దీని ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయని



పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. 15 వేల మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు.

# నవ సందేహాలు.. సమాధానం చెప్పు జగన్:

## షర్మిల బహిరంగ లేఖ



అమరావతి: మే 01 (తరణం బ్యూరో) సీఎం జగన్‌కు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బహిరంగ లేఖ రాశారు. నవ సందేహాలకు సమాధానం చెప్పాలని కోరారు. "ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధుల దారి మళ్లింపు వాస్తవం కాదాసాగు భూమినిచ్చే కార్యక్రమాన్ని ఎందుకు నిలిపివేశారు? 28 పథకాలను అర్ధంతరంగా ఎందుకు ఆపేశారు?ఎస్సీ, ఎస్టీలకు పునరావాస కార్యక్రమం ఎందుకు నిలిచిపోయింది? విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు ఎందుకు తీసేశారు? ఎస్సీ, ఎస్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి ఎందుకు సీట్లు నిరాకరించారు?ఎస్సీ, ఎస్టీలపై రాష్ట్రంలో దాడులు పెరిగాయి.. ఇది మీ వివక్ష కాదా? డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీని ఎందుకు సమర్థిస్తున్నారు? స్టడీ సర్కిళ్లకు నిధులివ్వకుండా ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు?" అని షర్మిల లేఖలో ప్రశ్నించారు

# మోదీ, అమిత్‌షా నాపై పగబట్టారు:

## సీఎం రేవంత్‌రెడ్డి

కోరుట్ల: మే 01 (తరణం బ్యూరో)కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజల అండతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు.ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు గతం కంటే భిన్నమన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలవాలని భాజపా చూస్తోందని.. తద్వారా దేశాన్ని అమ్మేయాలని భావిస్తోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన జనజాతర సభలో రేవంత్ మాట్లాడారు."బలహీన వర్గాలకు దక్కాల్సిన అవకాశాలు, నిధులు రాలేదు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి?ఈ అంశంపై నేను ప్రశ్నించా. మోదీ, అమిత్‌షా నాపై పగబట్టి దిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. దిల్లీ పోలీసులతో భయపెట్టాలని చూస్తున్నారు. కేసులకు రేవంత్ భయపడడు. చర్లపల్లి జైలుకు కేసీఆర్ పంపితే తిరగబడి కొట్లాడాం. మీ దగ్గర సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు.. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలున్నారు. మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు.. శపించారు. ఐదు రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్లయినా ఇవ్వలేదు.20 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు చూశా. గుజరాత్ నుంచి వచ్చి తెలంగాణలో పెత్తనం చేద్దామనుకుంటున్నారు. తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య ఈ



ఎన్నికల్లో పోటీ. ప్రెస్ మీట్ పెట్టి భాజపా కుట్రలు బయటపెడతా. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తోందో వివరిస్తా. రాజ్యాంగం మార్పు అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలోనే చేర్చారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడిస్తా. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా? గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా? మోదీ భయపెడితే బెదరడానికి ఇక్కడెవరూ లేరు" అని రేవంత్ అన్నారు.

# ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ మోసం... ఏపీ సహా 10రాష్ట్రాల్లో సీబీఐ దాడులు



దిల్లీ: మే 01 (తరణం బ్యూరో)ఆన్‌లైన్‌లో మోసపూరిత యాప్‌లపై దర్యాప్తు సంస్థలు కొరడా ఝుళిపిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హెచ్‌పీజెడ్ టోకెన్ యాప్ పెట్టుబడి పేరుతో మోసానికి పాల్పడిన కేసులో సీబీఐ దేశవ్యాప్తంగా దాడులు జరిపింది.10 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో 30 చోట్ల సోదాలు చేసినట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ సహా దిల్లీ, రాజస్థాన్, యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఈ దాడులు జరిపినట్లు సీబీఐ ప్రకటించింది.హెచ్‌పీజెడ్ టోకెన్ యాప్ మోసంలో పాత్ర ఉందన్న ఆరోపణలపై షిగూ టెక్నాలజీ ప్రై.లిమిటెడ్, లిలియన్ టెక్నోక్యాబ్ ప్రై.లిమిటెడ్ కంపెనీలు సహా ఆయా సంస్థల డైరెక్టర్లపై సీబీఐ ఇదివరకే కేసు నమోదు చేసింది. ఇందులో భాగంగా పది రాష్ట్రాల్లో మంగళవారం రాత్రి వరకు దాడులు జరిపి ముఖ్యమైన డిజిటల్ ఆధారాలను సీజ్ చేసింది. ఈ మెయిల్‌లతోపాటు మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ హార్డ్‌డ్రైవ్‌లు, సిమ్ కార్డులు, ఏటీఎం/డెబిట్ కార్డులు, ఇతర కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. పెట్టుబడిదారుల నుంచి నిధులను సేకరించేందుకు నిందితులు దాదాపు 150 బ్యాంకు అకౌంట్లను ఉపయోగించినట్లు సీబీఐ గుర్తించింది. క్రిప్టో కరెన్సీ, బిట్‌కాయిన్ మైనింగ్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా భారీ లాభాలు వస్తాయంటూ ఈ రెండు సంస్థలు వినియోగదారులను ప్రలోభపెట్టాయని సీబీఐ పేర్కొంది.

# వైకాపాకు ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గాలిలో దీపమే:

## పవన్ కల్యాణ్

మండపేట: మే 01(తరణం బ్యూరో) జగన్ పాలన నుంచి ఏపీకి విముక్తి కల్పించాలన్నదే తన బలమైన లక్ష్యమని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు.రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండపేటలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం చేసే రైతు నష్టాల్లో ఉన్నాడని.. గంజాయి పండించే వైకాపా నేతలు లాభాల్లో ఉన్నారని వ్యాఖ్యానించారు. ద్వారంపూడి కుటుంబం దోచుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. దశాబ్దం నుంచి తనను చాలా రకాలుగా ఇబ్బందిపెట్టారని.. ప్రజాసంక్షేమం కోసం ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కొంటానని చెప్పారు. "పట్టాదారు పాస్‌పుస్తకాలపై ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉండాలి. ప్రధానిగా మోదీ ఉన్నందున పాస్‌పోర్టుపై ఆయన ఫొటో లేదే? వైకాపాకు ఓటు వేస్తే ప్రజల ఆస్తులు గాలిలో దీపమే. మన ఆస్తి పత్రాలపై జగన్ హక్కు ఏంటని నిలదీయాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గంజాయి గూండాలను ఉక్కు పాదంతో నలిపేస్తాం. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తాం. వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందిస్తాం. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తాం. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేస్తాం. దళారుల దోపిడీ అరికట్టేందుకు



అన్ని రకాల చర్యలు చేపడతాం. సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాం. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను పంచాయతీలకే కేటాయిస్తాం. ప్రతిపక్షం కూడా లేకుండా కూటమి పార్టీలను గెలిపించాలి" అని పవన్ కోరారు.

# స్వతంత్ర అభ్యర్థులకు 'గాజు గ్లాసు'..

## ఈసీ నిర్ణయంపై హైకోర్టులో జనసేన పిటిషన్

అమరావతి: మే 01 (తరణం బ్యూరో)స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు కేటాయిస్తూ ఈసీ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టులో జనసేన పిటిషన్ వేసింది. తమకు కేటాయించిన గాజు గ్లాసును ఇతర అభ్యర్థులకు కేటాయించొద్దంటూ ఆ పార్టీ జనరల్ సెక్రటరీ ఈ పిటిషన్‌లో కోరారు.ఈ గుర్తును ఫ్రీ సింబల్ నుంచి తొలగించాలని ఈసీకి వినతి పత్రం ఇచ్చామని ఆ పార్టీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. రెండోసారి కూడా వినతిపత్రం ఇచ్చినా ఇప్పటివరకూ నిర్ణయం తీసుకోలేదన్నారు. తెదేపా, భాజపాతో జనసేన పొత్తులో ఉన్న కారణంగా.. ఈ గుర్తును స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించటం వల్ల కూటమికి నష్టం వస్తుందన్నారు. మరోవైపు జనసేన ఇచ్చిన అభ్యర్థనపై 24 గంటల్లో ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని ఈసీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ వ్యాజ్యంలో తెదేపా సైతం వాదనలు వినిపించేందుకు అనుబంధ పిటిషన్ వేసింది.

# మ్యానిఫెస్టోలో కార్మిక సంక్షేమానికి పెద్దపీట:

## తెదేపా అధినేత చంద్రబాబు

అమరావతి: మే 01(తరణం బ్యూరో)శ్రమ దోపిడీని ఎదిరించి శ్రమ శక్తి గెలుపొందిన మహోజ్వల చరిత్రాత్మక దినం 'మే డే' అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. మే డే సందర్భంగా ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.తమ కష్టంతో సమాజ నిర్మాణానికి చేయూతనిచ్చే శ్రామికుల హక్కులను కాపాడటంలో తెదేపా ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. మంగళవారం విడుదల చేసిన 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు గుర్తుచేశారు. రవాణా రంగ కార్మికుల కోసం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్, విద్యా రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు. బ్యాడ్జ్ కలిగిన ప్రతి ఆటో, ట్యాక్సీ డ్రైవర్‌కు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్‌కు ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు."వైకాపా ప్రభుత్వం మాదిరిగా ఈ చేత్తో సాయం ఇచ్చి ఆ



చేత్తో పదింతలు జరిమానాలతో తిరిగి లాగేసుకునే మాయలు మేం చేయం. జీవో 21 రద్దు చేసి జరిమానాల భారం తగ్గిస్తాం. వాహనాలపై వైకాపా ప్రభుత్వం పెంచిన గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గించడానికి కృషి చేస్తాం. గత తెదేపా ప్రభుత్వంలో అమలుచేసిన చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి అసంఘటిత కార్మికులందరికీ వర్తింపజేస్తాం. సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తాం. భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరిస్తాం. ముఠా కార్మికుల సంక్షేమానికి సైతం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# మేనిఫెస్టోలో బ్రాహ్మణులకుప్రాధాన్యత ఇవ్వడం హర్షనీయం.

## జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రసాదరావు

వేంపల్లె మే 1(తరణం విలేఖరి)టిడిపి పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇవ్వడం హర్షనీయమని జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పీ.వీ.ఎస్ వి.ప్రసాద్ రావు అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పోరేషన్ తో పాటు బ్రాహ్మణులకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తానని హామీ ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. ఆదాయం తక్కువ గల దేవాలయాల్లో పని చేసే అర్చకులకు గౌరవ వేతనం 10 వేలు ఇస్తానని చెప్పడం అభినందనీయ అన్నారు. అనేక దేవాలయాల్లో పూజారులతో పాటు బ్రాహ్మణులను కమిటి లో సభ్యుడుగా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. బ్రాహ్మణులకార్యకలాపాలు సాగించేందుకు బ్రాహ్మణ భవన్ నిర్మిస్తానని చెప్పడం హర్షనీయం అన్నారు. పేద బ్రాహ్మణులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పడం సంతోషకరమని చెప్పారు. రాష్ట్రంలోని బ్రాహ్మణుల పట్ల అంకిత భావంతో టిడిపి మేనిఫెస్టో విడుదల చేసిన చంద్రబాబు నాయుడుకు, పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేనిఫెస్టో బ్రాహ్మణులంతా కూడా తెలుగుదేశం పార్టీ వెంటనే ఉంటారని ఆయన అన్నారు

# పోలింగ్ పూర్తయ్యే వరకు ఎక్స్‌పెండిచర్ టీంలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలి..

## ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్, కలెక్టర్ హరినారాయణన్






నెల్లూరు మే 01(తరణం బ్యూరో )2024 సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎక్స్‌పెండిచర్ టీంలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ అన్నారు. బుధవారం సాయంత్రం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్, కేంద్ర ఎన్నికల పరిశీలకులతో కలిసి ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని ఎన్‌ఫోర్స్‌మెంటు టీంలు నిరంతరం నిఘా పెట్టి పనిచేయాలన్నారు. వేసవి దృష్ట్యా ఆరోగ్యం కూడా చూసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. చట్టపరంగా చేసే ఖర్చులు అభ్యర్థుల ఖాతాలోకి వస్తాయని, చట్టవ్యతిరేకంగా నిర్వహిస్తున్న మద్యం,నగదు,వస్తు పంపిణీ సీజ్ చేసి అరి కట్టాలన్నారు.

ఉచితాల పంపిణీ, యూపిఐ పేమెంట్స్, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్‌పై ప్రత్యేక నిఘా పెట్టి అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. తొలుత జిల్లాలో జరగనున్న ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను, జిల్లా భౌగోళిక పరిస్థితిని కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. జిల్లాలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒకటిన్నర నియోజకవర్గం తిరుపతి పార్లమెంటు పరిధిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో పురుష ఓటర్ల కంటే మహిళల ఓటర్లు ఎక్కువగా ఉన్నారని, నెల్లూరు రూరల్‌లో ఎక్కువగా ఓటర్లు ఉన్నారన్నారు. 1444 పోలింగ్ లోకేషన్లు, 2470 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత ఎన్నికలలో 79శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి 85శాతం పోలింగ్ శాతం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, టెంటు, తాగునీరు, ర్యాల్‌సెల్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, ప్రతి పోలింగ్ లోకేషన్‌కు ట్రై సైకిల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల పటిష్ట నిర్వాహణకు 16మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.అంతకు ముందు కమాండ్ కంట్రోల్ సెంటర్ ను నీనా నిగమ్ పరిశీ లించారు.అక్కడ నుండి చేపడుతున్న కార్య కలాపాలను వివరించారు.ఇప్పటివరకు కంప్లయింట్ సెక్షన్‌కు 3040 ఫిర్యాదులు అందగా, 99.5శాతం 1950 కాల్ సెంటర్‌కు 710 ఫిర్యాదులు రాగా పరిష్కరించినట్లు చెప్పారు. సివిజల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సరాసరిన 37 నిమిషాల్లో పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 550 సివిజల్ ఫిర్యాదులు రాగా 97శాతం పరిష్కరించినట్లు చెప్పారు. చెక్‌పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు చేస్తున్నామన్నారు. 2.5 కోట్ల నగదు, 1.58 కోట్ల మద్యం, 88 లక్షల విలువైన బంగారు, వెండి ఇతర లోహములు సీజ్ చేసినట్లు చెప్పారు. మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ద్వారా ఎలక్ట్రానిక్ ప్రకటనలకు అనుమతులు,టీవీ ఛానెల్స్ నిరంతరం పరిశీలిస్తున్నా మని వివరించారు.ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు జ్యోతి మోయ్ బ్కెలంగ్, కంచన్ రామ్ మీనా, ప్రసాద్ దత్తాత్రేయ ఎస్పీ అరిఫ్ హఫీజ్, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, డిఆర్ఓ లవన్న, ఎఎస్పీ సౌజన్య, పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి ఎంపీ ఎమ్మెల్యేల అభ్యర్థుల విజయం కోసం 14 వ వార్డు లో జోరుగా ఎన్నికల ప్రచారం.

## అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా.





మదనపల్లి మే 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి పట్టణం 14 వ వార్డు నందు వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ల విజయం కోసం అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా వార్డు లో జోరుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. బుధవారం ఉదయం ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్సిపి మేనిఫెస్టో కరపత్రాలను అందిస్తూ ఐదు సంవత్సరాలుగా ప్రతి గడపకు జగనన్న ప్రభుత్వం ద్వారా అందిన ప్రయో జనాలను గుర్తించి, ఈ నెలలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని, వైఎస్సార్సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రతి గడపకు రాజకీయాలకు అతీతంగా, నిష్పక్ష పాతంగా, అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తాయని వివరించారు. మదనపల్లి పట్టణం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలంటే ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ద్వారా మరియు నిస్సార్ అహ్మద్ ల ద్వారామాత్రమే సాధ్యం అన్నారు. ఇప్పటికే ప్రారంభమైన ప్రభుత్వ మెడికల్ కళాశాల పనులు పూర్తి కావాలన్నా మంజూరైన కేంద్రీయ విద్యాలయం పనులు జరగాలన్న, బీటి కళాశాల ను యూనివర్సిటీగా మార్చాలన్న పట్టణ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరి ఔటర్ రింగ్ రోడ్డు బైపాస్ రోడ్డు జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి కావాలన్నా వైయస్సార్సీపి ప్రభుత్వంతోనే అవి జరుగుతాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని ఆదరించి గెలిపించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జేసియస్ కన్వీనర్ భావాజాన్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమలాపురంలో ఘనంగా మే డే ఉత్సవాలు.



కమలాపురం, మే 1(త రణం విలేఖరి) కమలాపురం అడ్డరోడ్డు లో సిఐటియు వారు ఏర్పాటు చేసినప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కార్యక్రమంగా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ప్రతిన బూని నినదించే రోజు మేడి. ప్రస్తుతం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ బడా పెట్టుబడిదారులకు సంపదనంతా దోచి పెడుతున్నాయి పాలకవర్గాలు. ప్రభుత్వ రంగం నిర్వీర్యం చేయబడుతోంది. బుధవారం కమలాపురంలోనీ క్రాస్ రోడ్ వద్ద సి ఐ టి యు మే డే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలోసి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు సుబ్బరాయుడు ఆటో యూనియన్ జిల్లా నాయకులు రాజేష్ జండా ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగానే మితవాద శక్తులు, మతోన్మాదులు చెల రేగుతున్నారు. నిరుద్యోగం ,పేదరికం, దారిద్యం తాండవిస్తున్నాయి. . ప్రత్యేకించి మన భారతదేశంలో గత పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద బీజేపీ పాలన లో మతవిద్వేషాలు రెచ్చగొట్టబడుతున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా కార్పోరేట్ సంస్థలకు తాకట్టు పెట్టబడుతున్నాయి. ప్రజాస్వామ్య హక్కులు ఖూనీ చేయబడుతున్నాయి. ప్రభుత్వ ధర్మాగ్గాలను ప్రశ్నించిన వారిని దేశద్రోహులు ముద్ర వేసి జైల్ల లో కుక్కుతున్నారు. మహిళలు దళితులు మైనార్టీలపై విచ్చలవిడిగా దాడులు పెరుగుతున్నాయి. రోజురోజుకీ ప్రజల కొనుగోలు శక్తి పడిపోతున్నది. నిత్యవసర సరకుల ధరలు అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్నాయి. దేశంలో ఆకలి బాధలు పెరుగుతున్నాయి. మరోవైపు ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు లక్షల కోట్లకు అధిపతులుగా మారుతున్నారు గత 2023 మార్చి బడ్జెట్ సందర్భంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంపన్నులు పై వేసిన పన్నును 30 నుండి 22 శాతానికి తగ్గించింది. బడా పెట్టుబడిదారులకు పన్నుల్లో రాయితీలు ఇవ్వడమే కాకుండా, వారు బ్యాంకులకు ఎగ్గొట్టిన అప్పులను లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసి వారిని కాపాడుతున్నది. ఈ నేపథ్యంలో 2024 మే 13వ తేదీ జరుగుతున్న సాధారణ ఎన్నికలలో దేశాన్ని దివాలా తీయించిన మతవద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపిని ఓడించాలని కార్మిక వర్గానికి సిఐటియు పిలుపునిస్తున్నది. ప్రత్యేకించి మన ఆంధ్ర రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు రెండు కూడా దూ..దూ.. బసవన్నల వలె తలాడిస్తూ బిజెపికి దాసోహం అవుతున్నాయి. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలైన 10 సంవత్సరాల ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు వంటి హామీలను మోడీ ప్రభుత్వం అటకెక్కించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కోట్లాదిమంది పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అయినా ఉక్కు ఫ్యాక్టరీని తెగ నమ్మేందుకు లేదా నిర్లక్ష్యంగా మూసివేసేందుకు బిజెపి కుట్రలు పన్నుతోంది. ప్రస్తుత ఎన్నికలలో బిజెపికి 400 పార్లమెంటు సీట్లు ఇస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వాన రచించబడిన మతసామరస్యం , , లౌకిక విధానం, దళితులు గిరిజనులు మరియు బలహీన వర్గాలకు రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి సమాజా అభ్యున్నతికి దోహదపడుతున్న భారత రాజ్యాంగాన్ని కూకటి వేళ్ళతో ప్రకలించి వేస్తామని , బహిరంగంగా బిజెపి నాయకులు ప్రకటిస్తున్నారు. ప్రస్తుతం భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాదుల ఉచ్చు నుండి భారతదేశాన్ని కాపాడుకోవాలి అందుకు 2024 మేలో జరుగుతున్న ఎన్నికలు నాంది కావాలి. మే ఒకటో తేదీన కార్మిక వర్గం సంఘటితమై మతోన్మాద బిజెపిని దానితో పొత్తు పెట్టుకున్న శక్తులను చాటుమాటుగా తొత్తులుగావ్యవహరిస్తున్న వారినిఓడించివామపక్షవాదులనుగెలిపించేందుకు కార్మిక వర్గ దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక వర్గం ప్రతిన బూనాలని , విజ్ఞప్తి చేస్తున్నాము.2024 ఎన్నికల్లో మతోన్మాదులు వారిని అంటగాకుతున్న శక్తులను ఓడించండి, వాము పక్షవాదులతో కూడిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి ఈ కార్యక్రమంలో రాము ప్రసాద్ గోవిందు భాష

# శ్రీ మహా విష్ణువు, శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారు బ్రహ్మోత్సవాలు.





నెల్లూరు మే 01(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని క్రిష్ణారెడ్డిపల్లి గ్రామంలోని వైకుంఠపురంలో కొలువై ఉన్న శ్రీ మహావిష్ణువు, శ్రీ మహా లక్ష్మీదేవి అమ్మవార్ల బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరుచ్చిపై మోహినీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు విరివిగా పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఉభయదాతలుగా నెల్లూరుకు చెందిన మాగుంట పట్టాభిరామిరెడ్డి, జయప్రదమ్మ వ్యవహరించారు.

# వైకాపా పరిపాలన చూసి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఆశీర్వదించండి..

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సంస్థ చైర్ పర్సన్ పొనక దేవసేనమ్మ, గూడూరు అభ్యర్థి మేరిగా మురళీధర్ తనయుడు రేవంత్ చక్రధర్.



నెల్లూరు మే 01(తరణం బ్యూరో )చేయగలిగిన హామీలను సీఎం జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో పొందుపరిచారని, సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ పేర్కొన్నారు.గూడూరు రెండో పట్టణ పరిధిలోని 27వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమెతో పాటు వైకాపా అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి,నాయకులు పాల్గొన్నారు.వారికి స్దానికులు ఘన స్వాగతం పలికారు.గూడూరు రెండో పట్టణ పరిధిలో వైకాపా అద్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది.ఈ ప్రచారంలో స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,వైకాపా అభ్యర్ది మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి,నాయకులు పాల్గొన్నారు.ప్రచారంలో పాల్గొన్న నాయకులకు స్దానికులు ఘన స్వాగతం పలికారు.శాలువాలతో సత్కరించారు.ముందుగా వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవసేనమ్మ,రేవంత్ చక్రవర్తి తదితరులు ఇంటింటికి వెళ్ళి త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని ప్రజలను అభ్యర్దించారు.ఎన్నికలకు సంబందించి కరపత్రాలు అందజేశారు.ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వారు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ... చంద్రబాబు ఓట్ల కోసం అలవి కాని హామీలు ఇస్తున్నారన్నారు.చేయగలిగిన హామీలనే సీఎం జగన్మోహన్ రెడ్డి తన మేనిఫెస్టోలో పొందుపరిచారని తెలిపారు.గత వైకాపా పరిపాలన చూసి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు.మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్,ఎంపిగా గురుమూర్తిని గెలిపించాలని ఆమె ప్రజలను అభ్యర్దించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అద్యక్షుడు బొమిడి శ్రీనివాసులు,నాయకులు చేవూరి విజయమోహన్ రెడ్డి,బాలిబోయిన రమేష్,నాశిన నాగులు,బత్తిని విజయకుమార్,కోదండ రామయ్య,సురేష్ రెడ్డి,సాయి,షంషీర్,నరసయ్య,గిరిబాబు,చిన్నా,అజీజ్ ఖాన్,సురేష్,అన్నం మురళి,రాఘవ రెడ్డి,ఆల్తాఫ్,జహీర్,సుభాన్,మండి శ్రీనివాసులు రెడ్డి,శశిధర్ రెడ్డి, పూర్ణచంద్ర,సుప్రియ,విజయ్,రఫీ,తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి పార్టీల ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల విషయం కోసం ముమ్మర ప్రచారం.

## సూపర్ సిక్స్ పథకాలు, టిడిపి మేనిఫెస్టోను వివరిస్తూ ఓటర్లకు అవగాహన.

## మదనపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ముసలి కుంట నాగయ్య.



మదనపల్లి మే 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం సీటీఎం పంచాయతీ - 2 చిలకవారిపల్లి గ్రామం నందు మదనపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ముసలి కుంట నాగయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా మరియు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ల గెలుపు కోసం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. మంగళవారం రాత్రి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో గురించి అవగాహన కల్పించి ఈ నెల లో జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ను సైకిల్ గుర్తు పైన, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని పువ్వు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్డిఏ కూటమి దేశం మరియు రాష్ట్రం లో అధికారం లోకి వస్తే కలిగే ప్రయోజనాలు వివరిస్తు చైతన్య పరిచారు. ముఖ్యంగా రజకుల శ్రేయస్సు సమగ్ర అభివృద్ధి కి చంద్రబాబు నాయుడు మాత్రమే పెద్ద పీఠ వేశారని కావున అందరూ కూటమి అభ్యర్థులు విజయం కోసం అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఉమ్మడి పార్టీ ల ఆధ్వర్యంలో కేంద్రంలో ఎన్డిఏ ప్రభుత్వం , రాష్ట్రం లో టిడిపి అధికారం లోకి వస్తేనే ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డి రాంప్రసాద్, తెలుగుదేశం నాయకులు నరసింహులు మరియు మాజీ కౌన్సిలర్ అంబటి చలపతి, కోసూరు వేమనారాయణ, దిలీప్, మంజు, రాష్ట్ర రజక సాధికార కమిటీ మెంబర్ రామ్మూర్తి మరియు రజక సంఘం నాయకులు గోపాల్ గ్రామ కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికు లారా ఏకంకండి పారిశ్రామి కీ కరణ పేరుతో కార్పొరేట్ శక్తులకు దాసోహం అయిన ఎన్ డి ఏ ప్రభుత్వాన్ని ఒడిద్దాం

## - ఏ ఐ కె ఎం ఎస్ అధ్యక్షులు డి పి పోలయ్య





నెల్లూరు మే 01(తరణం బ్యూరో )8 గంటల పని విధానం అమలు కోసం తరతరాల దోపిడీ కి చరమ గీతం పాడాలని నాడు అమెరికా లోని చికాగో నగరం లోని కార్మికుల రక్తం చిందించి పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకునే లా చేయి చేయి కలిపి ఐక్యంగా సాగుదామని అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షులు డి పి పోలయ్య అన్నారు.ప్రపంచ మేడే కార్మిక దీక్ష దినం ను పురస్కరించుకుని సైదాపురం ఆసుపత్రి సర్కిల్ నందు బుదవారం మేడే జెండా స్థూపం వద్ద ఎర్రని తోరణాలతో ఎరు పెక్కించారు. ఈ సందర్భంగా పాత ఆసుపత్రి సర్కిల్ వద్ద మేడే కార్మిక దీక్ష దినం జెండాను డిపి పోలయ్యఎగురవేశారు. ఐ ఎఫ్ టి యు జెండాను జిల్లా కార్యదర్శి కె రమేష్ పార్టీ కార్యాలయం వద్ద ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డి పి పోలయ్య, ఐ ఎఫ్ టి యు డివిజన్ కార్యదర్శి కె రమేష్ లు మాట్లాడుతూ అమరుల రక్తార్ప ణ లతో సాధించుకున్న హక్కుల పై ప్రపంచీకరణ పేరు తో నేడు మోది ప్రభుత్వం దాడి చేస్తోందని అన్నారు.8గంటల పని దినానికి భద్రతకల్పించే 51,52,54,56,59 క్లాజులను నీరు గార్చిందని విమర్శిం చారు.65 ఏ క్లాజులతో12 గంటల పని దినానికి ఆమోద ముద్ర వేశారని ఆరోపించారు. నరేంద్రమోదీ ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి న్యాయ క్రిమినల్ చట్టాలకు కాలం చెల్లిందంటూ 2023 పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో డిసెంబర్ 21 న 19 చట్టాలను సవరించి డిసెంబర్ 26 న రాష్ట్ర పతి తో ఆమోద ముద్ర వేయించారన్నారు.సరళీకరణ భారతీకరణ పేరు తో నియంతృత్వ చట్టాల కొరలకు మరింత పొదును పెట్టారన్నారు.మహారాష్ట్ర లో 12 గంటల పనివిధానం ను తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని నరేంద్ర మోదీ కి దాసోహం అయిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవ రత్నాల పథకాల చాటున ఈ విధానం ను అమలు చేయాలని కుట్ర చేస్తున్నారని అధికారం నుండి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలసిన పరిస్థితి ఆసన్న మైందన్నారు.ఇండియన్ పీనల్ కోడ్,క్రిమినల్ ప్రొసీజర్ కోడ్,ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 లనుసవరించారని ఆరోపించారు.ఇండియన్ పీనల్ కోడ్ 1860 స్థానం లో బారతీయ న్యాయ సంహిత ను తీసుకు వచ్చారన్నారు.కాంగ్రెస్ అవినీతిని చీల్చి చెండాడి 2014 లో అధికారం లోకి వచ్చిన మోది నేడు వందల సంఖ్య లో అవినీతి లో కూరుకు పోయిన బడా వ్యాపారుల ను తన పార్టీ లోకి చేర్చు కున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ లో వున్న అవినీతి పరులందరిని వాషింగ్ మిషన్ లో వేసి వారికి సచ్చీ లూరు గా ముద్ర వేసి నేడు మోది ఎం పి లు గా నిలబెట్టుకుని ప్రచారం చేసుకుంటున్నారన్నారు.రాఫెల్ యుద్ధ విమానా ల కుంభకోణం లో పీక లోతుకు కూరుకు పోయి ఉన్నారన్నారు.2016 లో పెద్ద నోట్ల ను రద్దు చేసి నల్ల దన్నాని అరికడతానని చెప్పి ఆ పని చేయక పోగా డిజిటల్ ఇండియా పేరు తో బడా కార్పొరేట్ లకు సేవకుడు గా నిరూపించు కున్నాడన్నాడు. జి ఎస్ టి నీ తీసుకు వచ్చి రాష్ట్రాలను కేంద్రం పై అదార పడే విధంగా చెసి రాష్ట్రాల స్వయం ప్రతి పత్తిని దెబ్బ తీశారన్నారు.కేంద్ర రాష్ట్ర సంబంధాల ను దెబ్బ తీశా రన్నారు.2014 నుండి 2024 వరకు అధికారాన్ని వెలగ బెట్టిన మోదీ ప్రభుత్వం మరో సారి అధికారం లోకి రావటానికి ఆనేక కుట్రలకు కుతంత్రాల కు తెగ బడుతోందన్నారు. ఈ సారి అధికారం కు రావడమంటే భారత దేశాన్ని హిందూ రాష్ట్ర స్థాపన దిశగా పాలన చేయడమే నన్నారు.ఇటీవల రామ మందిరం ప్రారంభించిన వెంటనే తాను 400 సీట్లను గెలవ బోతున్నానని మైండ్ గేమ్ ప్రారంభించార న్నారు.400 సీట్లు వస్తే రాబోయే కాలం లో రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు బాహాటంగా ప్రకటిస్తున్నారన్నారు.ప్రస్తుతం అమలు లో వున్నది మూడో లోకిక వాదమని వాటిని రద్దు పరుస్తామని ప్రకటిస్తున్నారన్నారు.2019 ప్రజా ఉద్యమంతో పక్కన పడేసిన సి ఏ ఏనుతీసుకువస్తామంటున్నారన్నారు.ముస్లిం లను విదేశీ యులు గా పరాయి వారు గా చిత్రీకరిస్తూ మత ప్రాదిపాదిక పై ఉద్రిక్తతలను రెచ్చ గొడుతు మెజార్టీ హిందువులను సంఘటిత పరుస్తున్నారనీ వారు విమర్శించారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా కార్యదర్శి ఎం అంకయ్య ఐ ఎఫ్ టి యు డివిజన్ కార్యదర్శిసి హెచ్ చెంగల్ రావు, ఐ ఎఫ్ టి యు నాయకులు డి శ్రీను,వెంకటరమణ, ఈ శ్వరయ్య,వెంకటయ్య,సుధాకర్, ర త్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అండగా ఉండి తనను గెలిపిస్తే ఆదర్శ వంతంగా అభివృద్ధి చేసి చూపిస్తా.

## వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్.

## చెప్పింది అమలు చేసే ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి.

## మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి.



మదనపల్లి మే 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికలలో ప్రజలు అండగా ఉండి తనను గెలిపిస్తే ఆదర్శ వంతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ అన్నారు. బుధవారం మదనపల్లి నియోజకవర్గం రామ సముద్రం మండలం అరికెల మరియు మానేవారిపల్లి పంచాయతీ ల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా స్థానిక మండల నాయకులు మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ లకు పూలమాల లతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ నెలలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి అభ్యర్థించారు. చెప్పింది అమలు చేసే ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి, సియం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. కావున పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని, ఎమ్మెల్యే అభ్యర్థిగా నిస్సార్ అహమ్మద్ లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశానికి దిక్సూచిగా ఐదేళ్ల పాలన కొన సాగిందని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందడం ద్వారా ఆర్థిక ఇబ్బందులను అధిగ మించారన్నారు. ప్రస్తుతం విడుదల చేసిన మేనిఫెస్టోలోను చేసేవే చెప్పారని, చెప్పినవి వంద శాతం అమలు చేసి చూపిస్తారని స్పష్టం చేశారు. కావున ప్రతిష్టాత్మకంగా జరుగు తున్న ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏపీలో జగన్ ప్రభుత్వాన్ని శాశ్వతంగా ప్రజలు పక్కన పెట్టేస్తారు.

## పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని విమర్శ.

## ఎన్డీఏ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో అభివృద్ధి ఎలా ఉంటుందో రుచి చూపిస్తాం.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి.

## రాజంపేట పార్లమెంట్లో బిజెపి, టిడిపి కూటమి అభ్యర్థులదే విజయం.

## యువ నాయకుడు నిఖిలేష్ రెడ్డి ధీమా.



మదనపల్లి మే 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఏపీలో జగన్ ప్రభుత్వాన్ని శాశ్వతంగా ప్రజలు పక్కన పెట్టేస్తారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా వైకాపా కు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. నియోజక వర్గాలలో ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు కు భద్రత కల్పించడంలో విఫలం చెందారని పేర్కొన్నారు. బిజెపి లక్ష్యం 370 ఎంపీ సీట్లు గెలవడమేనని ఏపీలోనూ ఆరు స్థానాల్లో విజయం సాధి స్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఐదేళ్ల కాలంలో చేసింది శూన్యమని అప్పుల ప్రదేశ్ గా, అరాచక ప్రదేశ్ గా, మద్యాంధ్ర ప్రదేశ్ గా మార్చివేశారని నిప్పులు చెరిగారు. పరదాల చాటున తిరిగే ముఖ్యమంత్రిని శాశ్వతంగా ఇంటికి పంపాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ ఎన్నికల్లో నియంత పాలనకు చరమగీతం పాడాలన్నారు. ఎన్డీఏ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో అభివృద్ధి ఎలా ఉంటుందో ప్రజలకు రుచి చూపిస్తామని స్పష్టత నిచ్చారు. మాజీ ముఖ్య మంత్రి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తనయుడు నిఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు వారాలుగా మదనపల్లి పట్టణంలో ఉ త్సాహంగా గడపగడపను సందర్శిస్తూతమ అజెండాను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం జరుగు తొందని ప్రకటించారు. వంద శాతం పార్లమెంట్ పరిధిలో రెండు లక్షల మెజార్టీతో ఎంపీ అభ్యర్థి విజయం సాధిస్తారని, 30 వేల మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాష గెలుస్తారని చెప్పారు. మహాకూటమికి ప్రజలు భే షరతుగా మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఆనంతరం ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎత్తిచూపుతూ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్, అకుల కృష్ణమూర్తి, భగవాన్, పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్, నాయుకులు ఒసూరి కిరణ్ ఒసూరి భవాని, వసంత కుమార్ వేణుగోపాల్, పిల్ల స్వామి నాయక్ తో పలువురు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగా కార్మికులకు మజ్జిగ పంపిణీ.



కమలాపురం మే1(తరణం విలేఖరి) బుధవారంమేడే సందర్భంగా కమలాపురంలోని క్రాస్ రోడ్డు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో జెండా వందనం చేసి అనంతరము. కార్మికులకు మజ్జిగ పంపిణీ జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉషారాణి ప్రభావతి వెంకటేశ్వరి లక్ష్మీదేవి రేవతి స్వాతి స్వర్ణలత విజయ మయూరి సుమతి రాజేష్ డానియల్ షామీరు ముత్యాయ్యారు పాల్గొన్నారు.

# 4వ తేది నుంచి చెప్పలి హేళాంభ ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు.



కమలాపురం, మే 1(తరణం విలేకరి)కమలాపురం మండలంలోని, పెద్ద చెప్పలి గ్రామంలో వెలసి ఉన్న చెప్పలి (హేళాంభ)ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ఈ నెల 4 వ తేది నుంచి 10 వ తేది వరకు జరగనున్నాయి . 9 వ తేదిన నిండు తిరునా ళ్ళ ఉంటుందని భక్తులు భారిగా తరలి రానున్నారని ధర్మకర్తల మండలి, నిర్వాహకులు తెలిపారు.

02.05_Thur-Tharanam 1-8.qxd 5/1/2024 8:46 PM Page 4



# రెండో విడత ఈవీఎంల ర్యాండమైజేషన్

## కలెక్టర్ హరి నారాయణన్




నెల్లూరు, మే 01(తరణం బ్యూరో )2024 సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండో విడత ఈవీఎంల రాండమైజేషన్ ను కేంద్ర ఎన్నికల పరిశీలకులు నితిన్ సింగ్ బదారియా పర్యవేక్షణలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ నిర్వహించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో రెండో విడత ఈవీఎంల రాండమైజేషన్ చేపట్టారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఉదయగిరి, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కందుకూరు, కావలి, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను ఆన్లైన్ ప్రక్రియలో ర్యాండమైజేషన్ చేసి కేటాయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, ఈవీఎంల నోడల్ అధికారి పద్మాదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ అధికారులు సుబ్రహ్మణ్యం, మధుసూదన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ తోనే వడ్డెరలకు న్యాయం

## వడ్డెర సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య



సిద్దవటం మే 01(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే వడ్డెరలకు న్యాయం జరుగుతుందని వడ్డెర సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య తెలిపారు బుధవారం రాజంపేటలోని ఆకేపాటి భవన్లో రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ రెడ్డి సోదరుడు అనిల్ కుమార్ రెడ్డిని వడ్డెర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్ధవటం మండలం నుంచి కొంతమంది పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో కూడా తమ కులానికి న్యాయం జరిగిందని తెలిపారు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు ప్రస్తుతం ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా తండ్రి బాటలోనే నడుస్తున్నారని తెలిపారు. జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డిలు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు రోజుకు 400 ఇస్తాం .

## సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర .




కమలాపురం మే 1(త రణం విలేకరి)దేశంలో ప్రతి ఒక్కరికి పనికి ఆహార పథకం కింద ఉపాధి హామీ కి యూపీఏ 1ప్రభుత్వం చేసిందని ఇప్పుడూ ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఉపాధి కూలీలకు రోజుకు 400 రూపాయలు అందిస్తామని కమలాపురం సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి చంద్ర తెలిపారు. బుధవారం కార్మిక దినోత్సవం సందర్భంగా వల్లూరు మండలం దిగువ పల్లె ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని దేశంలో బిజెపి ఉపాధి హామీ చట్టాన్ని నెరవేరం చేసేందుకు ప్రతి బడ్జెట్ లోనే నిధులు తగ్గిస్తూ వస్తుందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలి ధర పెంచలేదన్నారు కాంగ్రెస్ సిపిఐ సిపిఎం ఆప్ ఇండియా ఓటమి అధికారంలోకి రాగానే ఉపాధి కూలీలకు రోజుకు 400 రూపాయలు ఇస్తామని కడప పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిళ గారి హస్తం గుర్తుపై కమలాపురం అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి గాలి చంద్ర కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో సిపిఐ వల్లూరు మండల కార్యదర్శి రామ మోహన్ రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్,వి గంగా సురేష్, జిల్లా సమితి సభ్యులు, బాల ఓబయ్య,జి వల రాజు,వెంకట రామ్, బ్రహ్మం,నాగార్జున,శివ,తదితరులు లు పాల్గొన్నారు

# ఎన్డీఏ అధికారం లోకి వస్తేనే యువత కు భవిష్యత్తు.

## విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.

## యువతకు ఉమ్మడి పార్టీల నాయకులు భరోసా.



మదనపల్లె మే 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఎన్డీఏ కూటమి అధికారం లోకి వస్తేనే యువత భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని, వైకాపా కు ఓటుతో బుద్ధిచెప్పాలని ఉమ్మడి పార్టీల నాయకులు దిశానిర్దేశం చేశారు. బుధవారం మదనపపల్లి పట్టణంలోని శేషసాయి కళ్యాణ మండపం నందు తెలుగు యువత, ఐటిడిపి ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి, ఉమ్మడి పార్టీల రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తనయుడు నల్లారి నిఖిలేష్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్లారి నిఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పాలనా కాలంలో యువత తీరని అన్యాయం జరిగిందన్నారు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అభివృద్ధి చేశారని కొనియాడారు. కిరణ్ కుమార్ రెడ్డి నిజాయితీపరుడని, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అవినీతిపరుడని విమర్శించారు. ఈ పదేళ్ల కాలంలో ఎంపీగా మిథున్ రెడ్డి చేసింది శూన్యమన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి యువతను నట్టేట ముంచేశారని, రాష్ట్రంలో పరిశ్రమలు లేక నిరుద్యోగులు పెరిగిపోయాయిన్నారు. ఉపాధి అవకాశాలు లేక యువత గంజాయికి బానిసలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేనినైనా మార్చగలిగే సత్తా కేవలం యువతకు మాత్రమే ఉందని, యువతను మోసం చేసిన వైఎస్ఆర్సిపిని ఓటుతో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కాగానే మదనపల్లి జిల్లాతో పాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ త్వరలో జరగబోవు ఎన్నికల్లో యువత సత్తా ఏమిటో వైయస్సార్సీపి చూపిద్దామన్నారు. యువత భవిష్యత్తు బాగుపడాలంటే ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు నాయుడు మేధస్సు, పవన్ కళ్యాణ్ చురుకుతనం రాష్ట్ర అభివృద్ధికి దోహద పడ తాయన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్లతో పాటు యువగళం నిధి కింద నిరుద్యోగ భృతిని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాటకొండ గురు ప్రసాద్, మార్పురి సుధాకర్ నాయుడు, జంగాల శివరాం రాయల్, ఆకుల కృష్ణమూర్తి, శ్రీరామ హరిహరన్, రాటకొండ హర్షవర్ధన్ రెడ్డి, రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డి, నవీన్ పెరవలి, వరుణ్ మార్పురి, నిరంజన్ నాని, రాజేష్ రాటకొండ, క్రాంతి అమ్మినేని, వంశీ నరసింహ, మహేష్, నాదెండ్ల అరుణ్ తేజ, సాయి, చరిత్, గగన్, ప్రణవ్ రాయల్, జస్వంత్ చౌదరి మరియు పెద్ద ఎత్తున తెలుగు యువత నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలను ఏర్పాట్లు

## కలెక్టర్ హరి నారాయణన్




నెల్లూరు మే 01(తరణం బ్యూరో )ఓటర్లు తమ ఓటు హక్కు ఎక్కడుందో తెలుసుకోవడానికి ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ చెప్పారు.బుధవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ లో ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కునువినియోగించుకోవాలన్నారు. మే 13వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు పోలింగ్ జరుగుతుందన్నారు. భారత్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఓటు హక్కు శాతాన్ని పెంచడానికి అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో నెల్లూరు నగరంలో ముఖ్యమైన ప్రాంతాల్లోమరియు మున్సిపాలిటీల్లో నియోజకవర్గ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్మార్ట్ ఫోన్ లేనివారు సమీపంలోని ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు ఎక్కడుందో తెలుసుకోవచ్చు అన్నారు. ఓటర్లు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రాల్లో ఉన్నది కూడా ఓటర్ హెల్ప్ లైన్ కేంద్రాలలో తెలుసుకోవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో నుడా వైస్ ఛైర్మన్ టి.బాపి రెడ్డి, డి.అర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా టీడీపీ ఇంటింటి ఎన్నికల ప్రచారం

## - రాజంపేట లో నల్లారి, సగవాసిల విజయం తథ్యం
## - ప్రజల నాడీ టీడీపీ వైపే
## - టిడిపి తో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి
## - ఎమ్మెల్సీ రామచంద్రయ్య, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్



ఒంటిమిట్ట మే 01 తరణం విలేఖరి ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ లతో కూడిన కూటమి సభ్యులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ఇందులో భాగంగా బుధవారం ఒంటిమిట్ట మండలంలోని దర్జీపల్లి, గొల్లపల్లి, దవంతరంపల్లి, నరసన్న గారి పల్లి, కోనరాజు పల్లి, గుంటి గారి పల్లి, అమ్మవారి పల్లెలలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. దేవదాయశాఖ మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ రామచంద్రయ్య మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి, హరి ప్రసాద్ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి శ్రీసుగవాసి బాలసుబ్రహ్మణ్యం గెలుపు కోసం సుగవాసి శ్రీనివాసులు ఒంటిమిట్ట మండలంలో చేస్తున్న ఇంటింటి ఎన్నికల ప్రచారంలో కార్యక్రమానికి హాజరై ప్రజలను బాలసుబ్రమణ్యం సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. యుద్ధానికి సిద్ధం అవ్వాలని తహతహలాడుతున్నారు.. సిద్ధం కు సంసిద్ధం కావాలి అని కోరుకోవటం ఊహించని రీతిలో మహిళా సంఘాలు కదిలాయన్నారు. సుగవాసికి .విజయం సాధించడం కోసం ఊరు వాడ తెలుగు దేశం పార్టీ జెండా పట్టి యుద్ధం మొదలైందన్నారు. ప్రస్తుతము తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరింప సాగారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోనికి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందడమే కాకుండా, అన్ని వర్గాల వారికి సమన్యాయం, లాభం చేకూరుతుందని అన్నారు. కూటమి పార్టీలు కలిసి విడుదల చేసిన మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని కచ్చితంగా ప్రజలకు అందే విధంగా చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ సమర్ధవంతమైన నాయకుడైన చంద్రబాబు నాయుడును ఎన్నుకోవాలని కోరారు. సుగవాస బాలసుబ్రమణ్యం ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉండి రాజంపేట నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.. ఇలాంటి సమర్థవంతమైన నాయకుడిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మాజీ కళ్ళు గీత కార్పోరేషన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నేతకామర వెంకట నరసయ్య,రమణ, ఈశ్వరయ్య, పసుపులేటి రమణ, డాక్టర్ శివ, లాయర్ రామదాసు టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కె.ఎస్.హెచ్ హాస్పిటల్ లో పురిటి, చిన్న పిల్లలకు అత్యాధునిక వైద్యం

## ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డా.కె.సద్దాం హుస్సేన్



కడప,మే1(తరణం విలేకరి)కడప నగరంలోని బాలాజీ నగర్ లో ఉన్న కె.ఎస్.హెచ్ పురిటి, చిన్న పిల్లల హాస్పిటల్ లో మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సింద్రోమ్ ( ఎం.ఓ.డి.ఎస్)తో ఉన్న పురిటి బిడ్డకు వైద్యులు పునర్జీవం పోశారు. వివాహమైన 15 సంవత్సరాలకు లేక లేక జన్మించిన ఆడపిల్ల జన్మించిందని సంతోషించే లోపే శిశువు అవయవాలు పనిచేయడం లేదని తెలియడంతో ఆ దంపతులు విలవిలలాడిపోయారు. చికిత్స అనంతరం నవజాత శిశు వు ఆరోగ్యంగా ఉండడంతో వారి సంతోషానికి అవధులు లేవు. మైదుకూరు కు చెందిన శిశు తల్లిదండ్రులు రామకృష్ణ, రోజా, వైద్యులు డాక్టర్ కె.సుమియ తో కలిసి ప్రముఖ ప్రముఖ పురిటి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.కె.హుస్సేన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ, రోజా దంపతులకు జన్మించిన ఆడ శిశువు కు అవయవాలు సక్రమంగా పనిచేయడం లేదని వైద్యులు తెలిపారన్నారు. ఏ హాస్పిటల్ కు వెళ్లిన వైద్యులు గ్యారెంటీ ఇవ్వలేమని వారికి చెప్పారన్నారు.ఏం చేయాలో పాలుపోని వారు కె.ఎస్.హెచ్ హాస్పిటల్ కు రెండవ రోజే వచ్చారన్నారు. శిశువుకు ఆక్సిజన్ సక్రమంగా అందకపోవడంతో పాటు, ఫిట్స్ వస్తున్నట్లు గమనించామన్నారు. అలాగే కిడ్నీలు పాడై, ఊపిరితిత్తుల నుంచి రక్తం కారుతున్నట్లు గుర్తించామన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ఈ వ్యాధిని మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ సింద్రోమ్ అని అంటారని తెలుపమన్నారు. వెంటిలేటర్ పై 14 రోజులు, హెచ్.ఎఫ్.ఓ.వి పై 3 రోజులు, కన్వెన్షనల్ వెంటిలేటర్ పై 11 రోజులు ఉంచామన్నారు. వారు ఆస్పత్రికి వచ్చినప్పుడు శిశువు కేవలం 1200 గ్రాములు మాత్రమే బరువు ఉందన్నారు. 650 గ్రాములు బరువు పెరిగి ప్రస్తుతం 1850 గ్రాముల బరువు ఉందన్నారు.శిశువు ఆరోగ్యంగా ఉందని,కళ్ళు తెరిచి చూడడం, తల్లి పాలు తాగడం కూడా చేస్తున్నట్లు చెప్పారు.అనంతరం డా.కె.సుమియ మాట్లాడుతూ ప్రజలు పురిటి బిడ్డలు, చిన్నపిల్లలకు సంబంధించి ఎలాంటి వ్యాధికైనా నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. కె.ఎస్.హెచ్ హాస్పిటల్ లో అత్యాధునిక వసతి సౌకర్యాలు, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు,ఎన్.ఐ.సి.యు, పి.ఐ.సి.యు సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. రాయలసీమ ప్రాంతం ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రోజా, రామకృష్ణ దంపతులు డా.హుస్సేన్,డా.సుమియ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కె. ఎస్.హెచ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# ,పదవీ విరమణ పొందిన మురళి యాదవ్ ను సన్మానించిన భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మే 01 (తరణం ప్రతినిఫి):హెచ్ సియు యూనివర్సిటీ ఉద్యోగి ట్రాన్స్ ఫోర్ట్ ఇన్చార్జ్ మురళి యాదవ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విజయవంతంగా సర్వీసు పూర్తి చేసుకొని పదవి విరమణ పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో హెచ్ సి యు కి వెళ్లి యూనివర్సిటీ ఉద్యోగి మురళి ట్రాన్స్ ఫోర్ట్ ఇంచార్జ్ ని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేసి భార్యాభర్తలతో పాటు కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..మురళి యాదవ్ పదవి విరమణ పొందిన తర్వాత కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో ఆడుకుంటూ ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండాలని భగవంతుని కోరారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న మాట్లాడుతూ.. జీవితాంతం కుటుంబం కోసం శ్రమించి పిల్లలను ప్రయోజకులుగా చేసి కుటుంబాన్ని అభివృద్ధిలోకి తీసుకొని రావడము కల్లారా చూడడం జరిగింది. ఇక ముందు భావి జీవితంలో కుటుంబ సభ్యులతో పాటు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవితం గడపాలని మనసా వాచా కోరుతూ భగవంతుని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్, స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ యాదవ్, తెలంగాణ బిసి ఉద్యమ నేత బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్, స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్, జనరల్ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి



సుదర్శన్, శివ, రాజయ్య, ప్రవీణ్ కుమార్, కేశవులు, అభిమానులు, దమయంతి, పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో బిఆర్ఎస్, బీజేపీ కి బిగ్ షాక్

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ నాయకులు



శేరిలింగంపల్లి, మే 01 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో చేరిన చందనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ గౌడ్ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు కరుణాకర్ గౌడ్, కుమార్ యాదవ్, రామచందర్, లక్ష్మ రెడ్డి లకి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.రేవంత్ రెడ్డి. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉరిటీ వెంకట్ రావు, రవీందర్ రెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాల ఐక్యవేదిక మేడే దినోత్సవం సందర్భంగా కార్మికులకు, రైతు కూలీలకు, మేడే దినోత్సవ శుభాకాంక్షలు

## బీసీ పోరాటయోధుడు బీసీల న్యాయం కోసం పోరాటం చేస్తున్న..బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మే 01 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి యూనివర్సిటీ గేటు వద్ద మే డే పురస్కరించుకొని సమావేశం జరిగింది. సుమారుగా 80 శాతం ఉన్న ప్రజలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పేద జనుల కోసం పోరాడుచున్న ఆంధ్ర రాష్ట్రంలో బోడె రామ్ చందర్ పైన అగ్రవర్ణాల చేస్తున్న దాడి, దౌర్జన్యాలు బీసీ ఐక్యవేదిక, బీసీ ఫెడరేషన్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, అభిమానులు తీవ్ర నిరసన తెలుపుతూ ఖండించడం జరిగింది. తరతరాలుగా పేద ప్రజానీకమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కూలి జనాలపై అగ్రవర్ణాల ధనవంతుల దౌర్జన్యాలు దాడులు కొనసాగడం శోచనీయం. పోరాటమే ఏకైక లక్ష్యంగా అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల యొక్క జేఏసీ ఏర్పాటు చేసి తెలుగు రెండు రాష్ట్రాల్లో పోరాటం చేసి అధికారం సాధించడం కోసం జైఏసి రూపంలో అందరూ పాల్గొనాలని బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ పేద జనం కోసం కూలీ వర్గం కోసం కార్మిక కర్షక దీనజనులకు అండగా న్యాయం కోసం పోరాటం చేద్దామని ప్రజలకు ఇందులో భాగస్వామ్యం అవ్వాలని తెలపారు. ఈ సమావేశంలో తెలుగు ఉమ్మడి రాష్ట్రాల చైర్మన్, తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న, ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్, మాణిక్ సింగ్, స్టూడెంట్స్ చేసి చైర్మన్ యాదవ్, మేడే ఉష కమిటీ చైర్మన్, కార్మిక విభాగం కార్యదర్శి, సుదర్శన్ సింగ్, ప్రవీణ్ కుమార్, శివ రాజయ్య, బిసి ఐక్యవేదిక ఆర్గనైజింగ్



సెక్రటరీ మురళి యాదవ్, పాల్గొని న్యాయపోరాటం కోసం భవిష్య ప్రణాళిక కోసం మే 11వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం చేద్దామని ఏకగ్రీవ ఆమోదంతో సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన..ఎమ్ అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 01 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర సీఎం, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మారబోయిన అనిల్ కుమార్ యాదవ్. మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ చేరికకు సహకరించిన వికారాబాద్ ఎమ్మెల్యే తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి వి.జగదీష్ గౌడ్.తెలంగాణ రాష్ట్రంలో సాగుతున్న ప్రజపాలనకు అండగా ఉండాలని, ఆనాటి ఇందిరమ్మ రాజ్యం పుణ నిర్మించదానికి తెలంగాణ రాష్ట్ర సీఎం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మరింత ప్రజలలోకి తీసుకొని వెళ్ళి చేవెళ్ల పార్లమెంటు గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని తన వంతు బలోపేతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని, స్వంత ఇంటికి తిరిగి చేరుకోవడం ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ తెలియజేశారు.

# నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల




నిర్మల్ మే 1 (తరణం బ్యూరో )నర్సాపూర్ (జి) పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి, పలు రికార్డులు పరిసరాలను పరిశీలించిన డా.జి.జానకి షర్మిలఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకి తక్షణమే న్యాయం జరిగేలా చేయాలి ఆదేశించారు బుధవారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్ ను నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి, జానకి షర్మిల ఆకస్మి కంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ రికార్డులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని అన్నారు. అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడుతూ. బాదితులు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ భయం లేకుండా న్యాయం జురుగుతుంది అని భావించి పిర్యాదు ఇవ్వటానికి వచ్చేల చూడాలనిఅన్నారు మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం రిసెప్షన్, టెక్నికల్ రూంలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బంది యొక్క విధులు మరియు వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హనుమండ్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన..కార్పొరేటర్ హమీద్ పటేల్

## కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి



శేరిలింగంపల్లి, మే 01 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర సీఎం, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండాపూర్ కార్పొరేటర్, వారి కుమారులు అఖిల్ పటేల్, అదిల్ పటేల్, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలియజేసారు. అలాగే రాష్ట్రంలో సాగుతున్న ప్రజపాలనకు అండగా ఉండాలని, ఆనాటి ఇందిరమ్మ రాజ్యం పుణ నిర్మించదానికి తెలంగాణ రాష్ట్ర సీఎం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మరింత ప్రజలలోకి తీసుకొని వెళ్ళి చేవెళ్ల పార్లమెంటు గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని తన వంతు బలోపేతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని, శక్తి వంచన లేకుండ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి అధిక మెజారిటీ తో రంజిత్ రెడ్డి గెలిపిస్తామని, తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ లో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం

## కసిరెడ్డి భాస్కరరెడ్డి



శేరిలింగంపల్లి, మే 01 (తరణం ప్రతినిధి):చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించి, ప్రధాని నరేంద్రమోడీని మూడోసారి ప్రధానిని చేయడం కోసం తమకు ఓట్లు వేయాలని చందానగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించిన బిజెపి రాష్ట్ర నాయకుడు, వికారాబాద్ ఇంచార్జి కసిరెడ్డి భాస్కరరెడ్డి. దేశం మరింత అభివృద్ధి చెందడం కోసం, నిజాయితీ పరుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే చేవెళ్ల పార్లమెంటు మరింత అభివృద్ధి చెందుతుందని కసిరెడ్డి భాస్కరరెడ్డి ఓటర్లను కోరారు. అవినీతి పరులను గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడి వారి కుటుంబాలను అభివృద్ధి చేసుకోవడంలో మాత్రమే దృష్టి పెడుతున్నారని, ఆలోచించి ఓట్లు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఓటర్ల నుండి సానుకూల స్పందన కనిపించింది. ఈ కార్యక్రమంలో 123 బూతు అధ్యక్షుడు శివరత్నాకర్, 124 బూతు అధ్యక్షులు తనవ్ నూకల, కో-ఆర్డినేటర్ శోభాదూభే, నవీన్, హరి, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మండల 10 వ తరగతి మండల టాపర్స్ కి ప్రతిభ పురస్కారాలు

ఖానాపూర్ మే 1(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10 వ తరగతి 2024 వార్షిక పరీక్షల్లో అత్యధిక జీపిఎ సాధించిన విద్యార్థులు కు ప్రతిభ పురస్కారాలు అందజేస్తానని నిర్మల్ జిల్లా ప్రప్రథమ రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వాల్గొట్ కిషన్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఖానాపూర్ మండలం లోని ప్రతి ప్రభుత్వ / జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి 10 వ తరగతి లో అత్యధిక జీపిఎ సాధించిన ఒక్కరికి మాత్రమే ప్రతిభ పురస్కారం అందజేస్తానని తెలిపారు. ఈ ప్రతిభ పురస్కారం కి ఎంపిక అయిన వాళ్లకి నగదు, విద్యదర్శిని తో పాటు ఘన సన్మానం చేయడం జరుగుతుందని, అర్హత కల వారు మే 25 లోగ ఆన్లైన్లో ఎస్ఎస్సి 2024 మార్చ్ మెమో ను 9441728535 నెంబర్ కి వాట్సాప్ ద్వారా పంపించాలని వాల్గొట్ కిషన్ తెలిపారు.

# ఖానాపూర్ లో ఏ ఐ టి యు సి, మే డే వేడుకలు




ఖానాపూర్ మే 1(తరణం బ్యూరో )ఎ ఐ టి యు సి ఆధ్వర్యంలో 138 వ మే డే కార్యక్రమం బుధవారం జరిగింది ఇందులో పాల్గొన్న వివిధ కార్మిక సంఘం నాయకులు నిర్మల్ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ఆర్ ఉపాలి తాపీ మేస్త్రి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడకుంట్ల రవి సివిల్ సప్లై జిల్లా కార్యదర్శి చిలుకూరి ఇస్తారి కడకుంట్ల నరసింహులు మధ్యల రాజలింగం భోగ లక్ష్మణ్ చంద్రయ్య నరసయ్య పిల్లి రమేష్ భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన మంత్రి మోడీ భారీ బహిరంగ సభకు విచ్చేసిన..గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, మే 01 (తరణం ప్రతినిధి):జహీరాబాద్ పార్లమెంట్ లోని అల్లాదుర్గ్ మండల్ లో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన భారీ బహిరంగ సభ కు ముఖ్యఅతిథిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ రావడం జరిగింది. ఈ భారీ బహిరంగ సభ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజ్జల ప్రేమేందర్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థులు బీబీ పాటిల్, రఘునందన్ రావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణ తారా, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఇంచార్జ్ లు భాస్వ లక్ష్మీనర్సయ్య, గంగారెడ్డి, సంగమేశ్వర్, రవి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, అనంతరావు కులకర్ణి, మాణిక్ రావు, పదాధికారులు, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొని సభను విజయవంతం చేశారు.

# పగడ్బందీగా నిర్వహించాలి టి ఎస్పీ ఎస్సి చెర్మన్ మహేందర్ రెడ్డి

నిర్మల్ మే 1(తరణం బ్యూరో )జూన్ 9 వ తేదీన నిర్వహించబోయే గ్రూప్ 1 పరీక్షకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని టిఎస్పిఎస్సి చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాదులోని టిఎస్పిఎస్సి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 10 వ తేదీ లోపు పరీక్ష కేంద్రాలను ఎంపిక చేయవలసిందిగా ఆదేశించారు. ఆర్డీవో లేదా ఆ స్థాయి అధికారులు ప్రత్యక్షంగా అన్ని జిల్లాల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ గల ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, కాంపౌండ్ వాల్, మరుగుదొడ్లలో నీటి లభ్యత వంటి సౌకర్యాలు తనిఖీ చేసి పరీక్ష కేంద్రాలను ఎంపిక చేయాలని తెలిపారు. గ్రూప్ వన్ పరీక్ష ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి మూడు నుంచి ఐదు పరీక్ష కేంద్రాలకు కలిపి ఒక తహసీల్దార్ స్థాయి అధికారిని ఫ్లైయింగ్ స్క్వాడ్ గా నియమించాలని ఆదేశించారు. పరీక్షల విధులు నిర్వహించే ప్రతీ అధికారికి కనీసం పరీక్షకు మూడు రోజుల ముందు అవగాహన కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఆర్టీసీ అధికారులతో చర్చించి పరీక్ష రోజు అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిపడినన్ని ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థులు ఎవరైనా అనారోగ్యానికి గురైనట్లయితే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అత్యవసర మందులు ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష నిర్వహణలో పోలీసుశాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద రెండంచల భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఈసారి పరీక్ష నిర్వహణలో బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టినందున పోలీసు శాఖ వారు ఒక పోలీస్ బయోమెట్రిక్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ పోలీస్ బయోమెట్రిక్ ఆఫీసర్ ను నియమించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఒక సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమించాలని



ఆదేశించారు. ఆ తర్వాత ఈసారి పరీక్షలో నూతనంగా ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానం పై టీఎస్పీఎస్సీ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం నిర్మల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్ష నిర్వహణకై అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి గంగారెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి, మోసపూరిత హామీలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, మే 01 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం గులాబీ మయంగా కొల్లూరు సన్నాహక సమావేశానికి తరలివచ్చిన గులాబీ పార్టీ శ్రేణులు సంగారెడ్డి జిల్లా పఠాన్ చేరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ తెల్లాపూర్ మున్సిపల్ మెదక్ పార్లమెంట్ ఎన్నికల సనాహక సమావేశంలో పాల్గొని, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశనం చేసిన పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. గత పదేళ్ళలో మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధిని గడపగడపకు వివరించి గులాబీ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను కోరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మే 8వ తేదీ పఠాన్ చేరు నిర్వహించ తలపెట్టిన కెసిఆర్ రోడ్డు షోను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, పార్టీ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, సతీమణి ప్రణీత రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ సంఘాల చైర్మన్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన..అందేలా కుమార్ యాదవ్

## కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి

శేరిలింగంపల్లి, మే 01 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి డివిజన్ ఇంచార్జి అందేలా కుమార్ యాదవ్, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకోసం అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలియజేసారు. అలాగే రాష్ట్రంలో సాగుతున్న ప్రజపాలనకు అండగా ఉండాలని, ఆనాటి ఇందిరమ్మ రాజ్యం పుణ నిర్మించడానికి తెలంగాణ రాష్ట్ర సీఎం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మరింత ప్రజలలోకి తీసుకొని వెళ్ళి చేవెళ్ల పార్లమెంటు గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని తన వంతు బలోపేతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని, శక్తి వంచన లేకుండ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి అధిక మెజారిటీ తో రంజిత్ రెడ్డి గెలిపిస్తామని అనుచరులతో



కలిసి ప్రచారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్ అనుచరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల పై అవగాహనా కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్

నిర్మల్ మే 1(తరణం బ్యూరో )ఎన్నికల విధులుపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పాఠశాలలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు రెండవ విడత ఎన్నికల అవగాహన శిక్షణ సదస్సు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, ఎన్నికలకు ఒక రోజు ముందే సమయానికి ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రదేశాలకు చేరుకొని సంబంధిత సామాగ్రిని తీసుకొని సూర్యాస్తమయం లోపు తమకు కేటాయించిన ఎన్నికల కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ రోజు ఉదయం 5:30 కు అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో 50 ఓట్లకు మాక్ పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహించిన తర్వాత సి ఆర్ సీ ప్రక్రియ చేయాలని తెలిపారు. మాక్ పోలింగ్ లో నమోదైన వీవీ ప్యాట్ స్లిప్పులను సంబంధిత కవర్లలో భద్రపరచాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతానికి సంబంధించిన వివరాలను వారి వారి సెక్టార్ ఆఫీసర్లకు అందజేయాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన 17 సి ఫారం, పి ఓ డైరీ, తదితర రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈవీఎంల పనితీరును పరిశీలించి వాటిలో ఏవైనా సమస్యలు తలెత్తినట్టయితే పై అధికారుల ఆదేశానుసారం మాత్రమే ఈవీఎం సెట్లను మార్చాలని



తెలిపారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలలో ఈవీఎం యంత్రాలను అందించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా కూడా మాస్టర్ ట్రైనర్లను అడిగి తెలుసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో 100% వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు. అనంతరం పలువురు మాస్టర్ ట్రైనర్లు అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, ఆర్డీఓ రత్నకళ్యాణి, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ పెంబి మండలసందర్శన



ఖానాపూర్ (పెంబి )మే 1(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజల్ అహ్మద్ (లోకల్ బాడీ ) పెంబి మండలం సందర్శించారు నీతి అయోగి కింద ఎంపికైనది దీనికొరకై మండల అధికారులతో డెవలప్మెంట్ లక్ష్యంపై మండల పరిషత్ కార్యాలయం పెంబి మండల అధికారులతో సమావేశం జరిపారు ప్రతి డిపార్ట్మెంట్ లక్ష్యము చేరుకొని స్టేట్ల బ్లాక్ డెవలప్మెంట్ పెంబి మండలమును ముందు ఉంచాలని తెలిపారు. తదుపరి గ్రామపంచాయతీ బిల్డింగును రికార్డ్స్ ను తదుపరి గవర్నమెంట్ పిహెచ్సి హాస్పిటల్ ను సందర్శించడం జరిగింది ,ఓపి రిజిస్టర్లు చూశారు. నూతనముగా నిర్మించబడే హాస్పిటల్ భవనాన్ని విజిట్ చేశారు తదుపరి గ్రామపంచాయతీ నర్సరీ , వేను నగర్ మోడల్ అంగన్వాడి బిల్డింగును విజిట్ చేశారు. వేణునగర్ జిపి నర్సరీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు ఇందులో ఎంపీడీవో రమాకాంత్, ఎంపీ ఓ, ఏ ఈ ఓ, ఏఈలు సిడిపిఓ ఏపివో వెటర్నరీ పిఎస్సి ,పంచాయతీ కార్యదర్శులు ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు

# వడ్డెరలు అందరూ వైసిపి తోనే

## ఒకరో ఇద్దరు పోయినంతమాత్రాన ఒరిగేది ఏమీ లేదు

## రాష్ట్ర వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షులు వడ్డే రమణ

రాజంపేట. మే. 1(తరణం ప్రతినిధి) రాజంపేట నియోజకవర్గంలో వడ్డెర సంఘం నాయకులు అందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోనే ఉండాలని ఒకరో ఇద్దరు పోయినంతమాత్రాన ఒరిగేది ఏమీ లేదని ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షులు, జేసిఎస్ కన్వీనర్ వడ్డే రమణ అన్నారు. బుధవారం రాజంపేట పట్టణంలోని ఆకేపాటి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్డీ రమణ మందపల్లి సర్పంచ్ హరి, మాధవరం ఎంపీటీసీ డి. శివయ్య మాట్లాడుతూ వడ్డెర సంఘం నాయకులు అందరూ ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తోనే ఉన్నారని ఇప్పుడు కూడా ఆయన కుమారుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తోనే ఉన్నారని అన్నారు. పార్టీ నుండి ఒకరో ఇద్దరూ పోయినంతమాత్రాన వాళ్ల వల్ల ఒరిగేది ఏమీ లేదని అన్నారు. కొంతమంది నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి వడ్డెరలు అందరూ వెళ్లిపోయారని దుష్ప్రచారం చేయడం తగదన్నారు. రాజంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు నియోజకవర్గం లోని వడ్డెర సంఘం నాయకులు అందరం కలిసి గెలిపించుకోవడం జరుగుతుందన్నారు. ఒడ్డెర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంచి ఉన్నత స్థానాలు కల్పించడం జరిగిందన్నారు. చంద్రబాబు హయాంలో వడ్డెర సంఘం నాయకులకు ఎక్కడా కూడా టికెట్లు ఇచ్చిన పాపను పోలేదన్నారు. రాష్ట్రంలో వడ్డెర నాయకులకు రెండు ఎమ్మెల్సీలు ఇచ్చిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని చెప్పుకోవచ్చు అన్నారు. ఒడ్డరులకు కార్పొరేషన్ అమలు చేసి ఎంతోమంది యువతకు లోన్లు తీసుకునే ఆర్థిక ఉపసంహాణం పొందడం జరిగిందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వడ్డెరల కు ఎంపీటీసీలు, సర్పంచులు, మున్సిపల్ చైర్మన్ లకు అవకాశమిచ్చి గెలిపించుకోవడం జరిగిందన్నారు. అన్ని విధాలుగా వడ్డెరల అభివృద్ధిని, ఆర్థికంగా




ఎదగాలని ఎంతో సహకరించే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని,ఆ పార్టీని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వదిలి పోయే ప్రసక్తి లేదన్నారు. ఎన్నోసార్లు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వడ్డెర సంఘం నాయకులు సమస్యలను తెలుపుకునేందుకు చంద్రబాబు నాయుడు దగ్గరికి వెళ్ళగా కనీసం కలిసే అవకాశం కూడా కల్పించలేని నాయకులు టిడిపిలో ఉన్నారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి వట్టిన సంఘం కులస్తులను వారి సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటారని అన్నారు. ఈ నెలలో జరగబోవు ఎన్నికలలో వడ్డెర సంఘం నాయకులు రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లకు ఓట్లు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, వడ్డెర సంఘం మాజీ చైర్మన్, ఏజెంట్ ,వివి రమణ, సుధాకర్ పల్లపు వెంకటేష్, కంచారపు రాజా ,ఐ వి. సుబ్బయ్య, డి. శివయ్య మాధవరం ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి జన్మదిన వేడుకలు

## పోటెత్తిన్న అభిమానులు, కార్యకర్తలు

(అనకాపల్లి.మే01,తరణం ప్రతినిధి)స్థానిక పట్టణంలో మంగళవారం ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ మేరకు నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎంపీ నివాసానికి విచ్చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కాగా ఎంపీ సత్యవతి జన్మదిన వేడుకల్లో భాగంగా శ్రీ సత్య దేవ ఆసుపత్రి అధినేత,ప్రముఖ వైద్యుడు, వైసీపీ రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహారావు ఆయన తన సతీమణి ప్రముఖ వైద్యురాలు,వైసిపి జిల్లా వైద్య విభాగం ఉపాధ్యక్షురాలు డాక్టర్ అలేఖ్య,తన మిత్ర బృందం రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, వైసిపి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కే యం నాయుడు,జిల్లా కార్యదర్శి పిల్లా రాజు,ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు మూనూరు శ్రీనివాసరావుతో కలిసి ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేశారు. డాక్టర్ సత్యవతి విష్ణుమూర్తి దంపతులకు దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి భారీ చిత్రపటాన్ని బహుకరించారు. ఎంపీ సత్యవతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ గా అనకాపల్లి ఖ్యాతిని దేశ రాజధాని లో ఇనుమడింపజేసిన ఘనత



ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి కే దక్కుతుందన్నారు.అనకాపల్లి పార్లమెంటు చరిత్రలో తనకంటూ ఓ అధ్యాయాన్ని ఆమె సృష్టించుకున్నారని తెలిపారు. ఆమె నియోజకవర్గాన్ని చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాసుపల్లి తాతయ్యలు, నడిగట్ల మధు, విల్లూరి సంతోష్, జగత్ సాయి, పల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా మేడే దినోత్సవ ం



రాజంపేట.మే.1 (తరణం ప్రతినిధి) ప్రపంచ కార్మికులు పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాజంపేట లోని ఏ ఐ టి యు సి కార్యాలయం వద్ద జెండాలను కార్మికులు పెద్ద ఎత్తున ఆవిష్కరించడం జరిగిందనీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య , భవన నిర్మాణం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటసుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సుదీర్ఘమైనటువంటి పోరాటాలు నిర్వహించి ప్రాణ త్యాగాలు చేసి, బలిదానాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్లో తొలగించడానికి వ్యతిరేకించారన్నారు. రానున్న కాలంలో కార్మికులందరూ ఒక తాటి మీదకు వచ్చి పెద్ద ఎత్తున పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గాలి చంద్ర ,ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఈ. సికిందర్, ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు కాటంశెట్టి వెంకటయ్య, ఏఐటీయూసీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఆటో వర్కర్స్ జెండా ఆవిష్కరణమే డే సందర్భంగా రాజంపేట పట్టణం పాత బస్టాండు లో ఆటో వర్కర్స్ యూనియన్ స్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు దస్తగిరి, సురేష్ ,ప్రసాద్ ,శివ, మనోహర్, నరసింహ. సివిల్ సప్లై హమాలీ, సూరి, కోదండ, ప్రసాద్. ఈశ్వరయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పరమయ్యగారి సుబ్రహ్మణ్యం వెంగల్ రెడ్డి. నర్సింలు. మహమ్మద్. మల్లికార్జున. కాసిం జీప్ వర్కర్స్ పి ప్రసాద్ గవర్నమెంట్ కాలేజ్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం అనంతరంఏఐటీయూసీ ఆఫీస్ వద్దకు ర్యాలీ జరిగింది. పాల్గొన్నారు.

# అధికారం కోసం చంద్రబాబు అమలు కానీ హామీలు ఇస్తున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి.

మదనపల్లె మే 1, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : చంద్రబాబు నాయుడు, కూటమి అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి కొండామర్రిపల్లి పంచాయతీ,ఇసుకనూతపల్లి పరిసరాల్లో మదనపల్లె వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల గెలుపు కోసం వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారానికి నిస్సార్ అహ్మద్ తనయుడు ఆబిద్,కొండామర్రిపల్లి పంచాయతీ సర్పంచ్ షేక్ ఫాతీమా,తట్టివారిపల్లి సర్పంచ్ సిద్ధల దీపా, వైఎస్ఆర్సిపి నాయకులు సిద్ధల వేమారెడ్డి,తట్టి నాగరాజ రెడ్డి, షేక్ ఇస్మాయిల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.నవరత్నాలు అనే సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజలను ఆదుకున్నారన్నారు.ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం సరితపించే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.అబద్ధపు హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు నాయుడు





ప్రయత్నిస్తు న్నారన్నారు. కూటమి కుట్రలను తిప్పికొట్టాలని, మరోసారి వైఎస్సార్సీపీని ఆదరించి,గెలిపించి సంక్షేమ పథకాలను యధావిధిగా పొందాలని స్పష్టం చేశారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న దామచర్ల జనార్దన్ రావు



ఒంగోలు మే 1 (తరణం బ్యూరో)ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని 34,35వ డివిజన్ ల నందు రోడ్డు షో నిర్వహించిన ఒంగోలు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఏమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావు, ఈ సందర్భంగా జనార్దన్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందజేస్తాం అని వివరించడం జరిగింది.చంద్రబాబు సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, మాగుంట శ్రీనివాసులరెడ్డి కి కూడా సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, సేఒంగోలు నియోజక వర్గ బిజెపి కన్వీనర్ యోగి యాదవ్ ,టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ డివిజన్ ల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్నికల సమీపిస్తున్న వేళ ఒంగోలు వైసిపి కి పెద్ద షాక్ కీలక నేతలు టిడిపిలో చేరిక

## నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి కీలక నేతలు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ లు అయినా బత్తిన ఘనశ్యాం సింగరాజు రాంబాబు లు

## వైసిపి నాయకులతో నిండిపోయిన టిడిపి 10, 16 డివిజన్ కార్పొరేటర్లు పంచాయతీ సర్పంచులు ఉప సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు

ఒంగోలు మే 1 ( తరణం బ్యూరో)ఒంగోలు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, యువనేత నారా లోకేష్ సమక్షంలో దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఒంగోలులోని ఎ1 ఫంక్షన్ హాల్ ఎదురు యువగళం సభా ప్రాంగణంలో పార్టీలో నూతనంగా చేరిన వారికి యువనేత లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. లోకేష్ మాట్లాడుతూ వైసిపి పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు చంద్రబాబునాయుడు నాయకత్వంలో పనిచేయడానికి కలసి వచ్చే వారందరికీ తమ పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు నేతృత్వంలో పనిచేసేందుకు అన్నివర్గాల వారు టిడిపిలోకి వస్తున్నారని తెలిపారు. అందరూ కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేయాలని కోరారు.



టిడిపి లో చేరిన ప్రముఖుల్లో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ లు అయినాబత్తిన ఘనశ్యాం, సింగరాజు రాంబాబు, వైసీపీ కు చెందిన 10వ డివిజన్ కార్పొరేటర్ బెంగలూరు నరసయ్య ,16వ డివిజన్ కార్పొరేటర్ నాగ భూషణం, వైసిపి రాష్ట్రనాయకులు దమ్మాలపాటి రమేష్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ అడ్వయిజర్ సోమిశెట్టి సుబ్బారావు గుప్త, ఆల్ ఇండియా కాపు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కత్తి శివ, మాజీ సర్పంచులు మూగ వెంకటేశ్వర్లు, మూగ ధనలక్ష్మి, మాజీ ఉపసర్పంచులు కొండే సురేష్, మూగ శ్రీనివారావు, సీనియర్ నాయకులు మూగ లక్ష్మణ, తుమ్మకూరి హనుమంతరావు, షేక్ నాగూర్ వలి, కూరపాటి నగేష్ బాబు, రాయపాటి వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికలవేళ టిడిపికి పెరుగుతున్న ఆదరణ



కర్నూల్ మే 01తరణం బ్యూరో ఎన్నికల రోజులు దగ్గర పడేకొద్దీ రోజురోజుకి ఎమ్మిగనూరులో జన ఆదరణ పెరుగుతుందని ఎమ్మిగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి వి జయ నాగేశ్వర రెడ్డి ,తెలిపారు అనంతరం ఏమ్మిగనూరు నియోజకవర్గం పరిధిలోనే గోనెగండ్ల ,గంజిల్లా, కొనకలదిన్నె ,గ్రామాలకు చెందిన సుమారు 200 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో బివి జై నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో చేరారు . రోజు రోజుకి జన ఆదరణ పెరగడంతో వైయస్సార్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలినట్లు ఉందని తెలిపారు .

# యువకులు పెద్ద ఎత్తున బిజెపిలో చేరిక

## పోతుగుంట్ల రమేష్ నాయుడు

రాజంపేట.మే.1 (తరణం ప్రతినిధి)రాజంపేట మండలం మండలం రాజు పల్లి గ్రామానికి సంబంధించిన నవీన్, శరత్ మిత్రబృందం పెద్ద ఎత్తున యువకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్ల అభిమానం, విశ్వాసంతో బుధవారం బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు, పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ లు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద ఎత్తున యువకులు పార్టీలో చేరడం చాలా శుభ పరిణామం అన్నారు. నరేంద్ర మోడీ రాబోయే ఎన్నికల్లో 400 సీట్లు గెలవాలని పిలుపునిచ్చారనీ, దాంట్లో మన రాజంపేట పార్లమెంట్ కూడా ఉండాలని దానికి అనుగుణంగా అందరూ ఈ 13 రోజులు కష్టపడి పనిచేసి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థి సుబ్రహ్మణ్యం ను అధిక మెజార్టీతో గెలిపించాలని



వారు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, పట్టణ అధ్యక్షులు గుణ వర్మ, బిజెపి నాయకులు హిమగిరి, షబ్బీర్ అహ్మద్, నరేంద్ర, తోట నగేష్, రమణ, వెంకటయ్య, చందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగిమల్ల గ్రామంలో ఆకేపాటి ఇంటింటి ప్రచారం

## వైసీపీ నాయకులకు బ్రహ్మరథం పట్టిన వంగిమల్ల ప్రజలు

అన్నమయ్య మే 1( తరణం బ్యూరో)అన్నమయ్యజిల్లా జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లిమండలంలో వంగిమల్ల పంచాయితీలో బుధవారం రాజంపేట రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ,రాజ్య సభ సభ్యుడు ఎంపీ మేడ రఘునాథరెడ్డి ప్రచార నిమిత్తం ఒంగిమల్ల గ్రామంలో పర్యటించారు ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైసిపి నాయకుడైన మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి బ్రహ్మరథం పట్టారు ఆయనతోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు కలిసి పూలదండలతో ఘనంగా స్వాగతం పలికారు. వీరితోపాటు మండల వైసీపీ నాయకులు సీనియర్ నాయకుడు గాలివీటి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి రాజంపేట నియోజకవర్గం గాలివీటి విజయసాగర్ రెడ్డి గాలివీటి వీరనాగిరెడ్డి వివేకానంద రెడ్డి లు పాల్గొనడం జరిగింది ముందుగా దిగువ రాజు పల్లి పంచాయితీలో కల్లేవాండ్లపల్లె బలిజపల్లె గొల్లపల్లె రాచపల్లి, పెద్దూర్ కస్బా, పెద్ద హరిజనవాడ, అదేవిధంగా వంగిమల్ల పంచాయతీలో దుగ్గనపల్లి నల్ల పర్వతయ్య గారి పల్లి టెంకాయ చెట్లపల్లి ఉప్పరపల్లి కావలిగడ్డలోప్రచారం నిర్వహించాలని. సోమవారం పంచాయతీలో సోమవారం పంచాయతీలో పుత్తవాండ్లపల్లి హరిజనవాడ దండువారిపల్లి తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు ముఖ్యంగా పెద్దూరు కస్పాలో ముస్లింలందరూ కలిసి వైసిపి నాయకులకు ఘన స్వాగతం పలికారు



తామున్నామంటూ వారితోపాటు ప్రచారంలో ప్రతి ముస్లిం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగులమ్మ , ఎంపీటీసీ నగులయ్య, సరస్వతమ్మ, వైసిపి నాయకులు రవి, యం.జనార్ధన్ రెడ్డి, జయా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విఆర్ విద్యాసంస్థల అధినేత వీ ఆర్ రెడ్డి వొంగిమల్ల. బాబు రెడ్డి, నారాయణ రెడ్డి, జడ్పిటిసి శివరాం, జె సియస్ ఒదివీడు నరేష్ స్వామి,వైసిపి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల దినోత్సవం(మే డే )






కడప, మే 1( తరణం ప్రతినిధి )2024 మే 1వ తేదీన కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే “మే డే” దినోత్సవమును కడప నగరం ప్రకృతి నగర్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడే ప్రాముఖ్యతను వివరించారు, కార్మికులు ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. కనీస వేతనాల చట్టం గురించి వివరించారు, ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ మరియు ఇతర నిబంధన చట్టం గురించి వివరించారు, ఈ శ్రమ కార్డులను గురించి వివరించారు, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు, న్యాయసేవాధికార సంస్థ యొక్క విధి విధానాలు తెలియజేశారు, పార లీగల్ వాలంటరీ లు, ప్యానల్ న్యాయవాదుల , లీగల్ ఎయిడ్ క్లినిక్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం యొక్క విధి విధానాలు తెలియజేశారు. లోక్ అదాలత్ ఉపయోగాలు తెలియజేశారు. మే డే/కార్మికుల దినోత్సవం 2024 థీమ్:మారుతున్న వాతావరణంలో పని వద్ద భద్రత మరియు ఆరోగ్యాన్ని నిర్ధారించడం.ఏమైనా సమస్యలు ఉంటే కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ, దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, కడప, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# సంక్షేమం - అభివృద్ధికి సమాన ప్రాధాన్యత టిడిపి మేనిఫెస్టో

## తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట.మే.1 (తరణం ప్రతినిధి) సమాజంలో అన్ని వర్గాల వారికి అభివృద్ధి - సంక్షేమాన్నికి బాటలు వేస్తూ అద్భుతంగా ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించదని రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. బుధవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనుకబడిన,అప్పుల పాలైన రాష్ట్రాన్ని గడ్డెక్కిస్తూ పేద ప్రజలను ధనికులుగా చేసే విధంగా తెలుగుదేశం,ఉమ్మడి మేనిఫెస్టో ఉ ఒదన్నారు.అదేవిధంగా 2019 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మోసపోయి చేసినటువంటి ఒక చిన్న తప్పిదం వల్ల ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనటువంటి ఒక జాతి ఏదైనా ఉందంటే అది మన తెలుగుజాతేనని,తెలుగు ప్రజలు అమెరికా లాంటి ప్రపంచ దిగజాలైనటువంటి ఐటీ కంపెనీల యొక్క భవిష్యత్తును నిర్ణయించేటువంటి స్థాయిలలో దేశ విదేశాలలో మంచి గుర్తింపు పొందారనీ.అటువంటి తెలుగు జాతికి సంబంధించినటువంటి ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్ అధోగతి పాలయిందన్నారు.వైకాపా పార్టీ అధికారం చేపట్టాక స్వలాభం కోసం,ప్రజాధనాన్ని లూటీ చేసే విధంగా ఆంధ్ర రాష్ట్రంలో 13 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందన్నారు.తప్పు చేసిన తర్వాత కనీసం రాష్ట్రంలో అభివృద్ధి కూడా జరగలేదన్నారు. సంక్షేమం పేరుతో రూ.10 రూపాయలు ఇచ్చి రూ.100 రూపాయలు దోచుకున్నారని జగన్ మోహన్ రాజు విమర్శించారు.వైకాపా ప్రభుత్వంలో నిత్యవసర ధరలు తోపాటు,పన్నులు, విపరీతంగా పెంచారన్నారు.ఈ విపత్కరమైన పరిస్థితులను ఎదుర్కొన్నటువంటి తరుణంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కూడా వేచి చూసింది ఏంటంటే రాష్ట్రాన్ని సమర్ధవంతంగా అభివృద్ధి పథంలో నడిపించగలిగేటువంటి ఒకే ఒక్క వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ప్రజలు విశ్వసించారన్నారు.



ప్రజల యొక్క ఆకాంక్షను నెరవేర్చే విధంగా ఉమ్మడి కూటమిగా ఏర్పడి తెలుగుదేశం మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందన్నారు.బాబు సూపర్ -6 సంక్షేమ పథకాలతో పాటు,మరి ముఖ్యంగా యువత యొక్క ఉపాధి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందన్నారు.చంద్రబాబు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ తో పాటు,యువతకి ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.ఈకార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మైనార్టీ నాయకులు ముస్తాక్ హుస్సేన్,రాజంపేట మండల పార్టీ ఉ పాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి సింగన పరశురాం నాయుడు, పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,గుణ శంకర్,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభ్యర్థి తో కలిసి గుల్జార్ భాష ఇంటింటి ప్రచారం



రాజంపేట. మే.1 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణంలోని ఉస్మాన్ నగర్ లో బుధవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం తో కలిసి మైనార్టీ నాయకులు గుల్జార్ భాష, అబూబకర్, అష్రఫ్ లు ఇంటింటి ప్రచారకులు పాల్గొన్నారు. మైనార్టీ నాయకులు ఉస్మాన్ నగర్ లోని ఇంటి ఇంటికి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను తీసుకెళ్లి పరిచయం చేయడం జరిగింది. ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన సుగవాసి బాలసుబ్రమణ్యం కు సైకిల్ గుర్తుపై, లోక్ సభ భాజపా అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఓటర్లను సుగువాసి బాలసుబ్రమణ్యం అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణపై సూక్ష్మ దృష్టి

## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
## -సూక్ష్మ పరిశీలకుల(మైక్రో అబ్జర్వర్ల)కు ఒక్కరోజు శిక్షణ
## -ఎన్నికల సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు, భానుదాస్ పాలవె హాజరు




కడప, మే 1( తరణం బ్యూరో)ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు.. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సూక్ష్మ దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్ల)కు సూచించారు.బుధవారం జిల్లా పరిషత్ సభాభవన్ లో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ విధుల్లో పాల్గొనే.. మైక్రో అబ్జర్వర్లకు జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ అధ్యక్షతన ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు.. ఎన్నికల సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు, భానుదాస్ పాలవె, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. శిక్షణ కార్యక్రమానికి హాజరైన సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్ల)కు ఎన్నికల నిర్వహణలో వారు నిర్వర్తించాల్సిన విధులను తెలియజేసి, పలు సూచనలు అందించారు. కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా సూక్ష్మ దృష్టితో నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల పరిశీలకులుగా... కునాల్ సిల్కు, భానుదాస్ పాలవె లను నియమించిందన్నారు. అలాగే



సూక్ష్మ పరిశీలకులు కేంద్ర ఎన్నికల మార్గదర్శకాలను అనుసరించి విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బ్యాంకింగ్, ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే సూక్ష్మ పరిశీలకులుగా.. నియమించడం జరిగిందన్నారు. స్థానిక ప్రజలు, రాజకీయ నేతల పరిచయాలు, సంబంధాలు, ప్రమేయం లేకుండా.. పోలింగ్ నిర్వహణను సూక్ష్మ దృష్టితో పరిశీలించాల్సి వుంటుందన్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి.. మైక్రో అబ్జర్వర్లకు డ్యూటీల కేటాయింపు, ఏ పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించాలి అనే వివరాలను.. పోలింగ్ తేదీకి ముందుగా తెలియజేయడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా వసతి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను పాటిస్తూ.. ఎన్నికల విధి నిర్వహణలో ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ.. చిత్తశుద్ధితో, భాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏ.ఎస్.డి. ఓటర్ల జాబితాను దగ్గర ఉంచుకుని.. పోలింగ్ స్టేషన్ కు వచ్చే ఓటర్లను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిడీఎంఎస్ యాప్ ద్వారా.. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ సరళిని పరిశీలించాలన్నారు. పోలింగ్ ఏజెంట్ల ఎంపికపై కేంద్ర ఎన్నికల సంఘం నిర్దిష్టమైన నిబంధనలను అమలు చేసిందన్నారు. ఆ నిబంధనల మేరకు పోలింగ్ ఏజెంట్లు హాజరవుతున్నారా.? లేదా అనే అంశాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కునాల్ సిల్కు, భానుదాస్ పాలవె తాము పరిశీలించిన పలు పోలింగ్ స్టేషన్లలో ఈసీఐ నిబంధనల మేరకు అన్ని రకాల కనీస సదుపాయాలు సక్రమంగా సమకూర్చడం జరిగిందన్నారు. పోలింగ్ రోజున విధులకు హాజరయ్యే మైక్రో అబ్జర్వర్లు నిర్భయంగా ఎలాంటి ఒత్తిడులకి లోను కాకుండా సమర్ధవంతంగా విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధులకు జహాజరమయ్యే లోపు పోలింగ్ స్టేషన్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు సంబందించిన అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో అవాహన పెంచుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్స్ విభాగం నోడల్ అధికారి సురేష్ రెడ్డి, జిల్లా మాస్టర్ ట్రైనర్ జోయల్ విజయ్ కుమార్, మైక్రో అబ్జర్వర్లుగా ఎన్నికల విధులకు హాజరయ్యే పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గువ్వల చెరువు గ్రామం లో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



అన్నమయ్య మే 1( తరణం బ్యూరో)రామాపురంమండలం,గువ్వల చెరువు గ్రామం,గోపగుడిపల్లె పంచాయతీలో సర్పంచ్ కుటుంబ సభ్యులు ముంగర రేడ్డయ్య వైసిపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అయ్యారు వీరికి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు.వీరితోపాటు వారి అనుచర వర్గం మరియు గ్రామంలోని పలు కుటుంబాలు వైసిపి నీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. గత ఐదేళ్లలో ఈ ప్రాంత అభివృద్ధి కుంటున పడిందని, త్రాగునీటి సమస్య పెరిగిపోయిందని, పంచాయతీలలో నిరుద్యోగ యువత పెరిగారని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నాయకత్వం పై నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ ముఖ్య నాయకులు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ ల ఉమ్మడి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.